ఉత్తర ద్వారం..

● విష్ణుమూర్తికి ప్రీతిప్రదం ● ముస్తాబైన వైష్ణవ ఆలయాలు

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 22 : హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకొనే ప్రధాన పండుగల్లో వైకుంఠ ఏకాదశమి ఒకటి. హిందూ క్యాలెండర్ ప్రకారం చైత్రమాసంతో మొదలుకొని ఫాల్గుణ మాసం వరకు ఏటా 24 ఏకాదశిలు వస్తుంటాయి. అందులో సూర్యగ్రమనం ప్రకారం ధనుర్మాసంలో శుక్లపక్షమి ఏకాదశి, పుత్రద ఏకాదశి అని పిలుస్తారు. శ్రీహరికి ఇష్టమైన ప్రదేశం వైకుంఠం. ఇష్టమైన తిథి ఏకాదశి. అలాంటి ఏకాదశుల్లో అత్యంత ప్రాధాన్యమున్నదే వైకుంఠ ఏకాదశి. స్వర్గధామం, ముక్కోటి ఏకాదశి అని పిలిచే ఈ ఏకాదశిని వైష్ణవ ఆలయాల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

నేడు
వైకుంఠ ఏకాదశి

మేరకు ముక్కోటి ఏకాదశి రోజునే వైకుంఠ ద్వారాలు తెరిచి విష్ణుదర్శన భాగ్యం కల్పించారట. ఈ రోజు విష్ణువును జాజి పూలతో అర్చించడం, పాయసం వంటి తీపి పదార్థాలు, ఆకుపచ్చని పండ్లు నైవేద్యంగా సమర్పించి స్తుతించడం శుభప్రదమని వేదపండితులు చెబుతున్నారు.

పాల సంద్రాన్ని చిలికిన రోజు..

పాలసంద్రాన్ని దేవదానవులు చిలకగా ముక్కోటి ఏకాదశి రోజునే హాలాహలం, అమృతం కూడా ఉద్భవించాయని పురాణాల్లో పేర్కొన్నారు. ఈ హాలాహలాన్ని దేవతల కోరిక మేరకు పరమశివుడు మింగి గరుత్మంతుడిగా పేరు పొందాడు. సంద్రం నుంచి లభించిన అమృతాన్ని విష్ణుమూర్తి దేవతలకు పంచారని, ఇదే రోజున జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతను అర్జునుడికి ఉపదేశించారని ప్రతీతి. విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు అసురుల అభ్యర్థన

మెదక్‌లో ముస్తాబైన కోదండ రామాలయం

దర్శనం ఉదయం 4 గంటల నుంచే..

ఉత్తర ద్వార దర్శనం శనివారం వేకువజామునే (ఉదయం 4 గంటల నుంచి) ప్రారంభమై రోజంతా కొనసాగుతుంది. ఉదయం పది గంటలలోపు ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం మంచిదని వేద పండితులు తెలుపుతున్నారు. ఈ రోజున విష్ణు భగవాణుడిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని దేవాలయాలన్నీ ముస్తాబయ్యాయి.

ముక్తి మార్గం..

● అన్ని ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు ● వేకువజాము నుంచే దర్శనభాగ్యం

ఏకాదశి వ్రత నియమాలు..

- దశమినాటి రాత్రి నిరాహారులై ఉండాలి.
- ఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండాలి.
- సత్యవ్రతాన్నే వచించాలి.
- అబద్ధాలు చెప్పొద్దు.
- స్త్రీ సాంగత్యం పనికిరాదు.
- చెడు పనులు, దుష్టతలంపులు చేయరాదు.
- రోజంతా జాగరణ చేయాలి.
- ఏకాదశినాడు అన్నదానం చేయాలి.

ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి...

ఉత్తర ద్వార దర్శనం చేసుకోనున్న ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం 4 గంటలకు జిల్లా కేంద్రం మెదక్‌లోని కోదండ రామాలయం, వేంకటేశ్వర దేవాలయంలో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు ఆలయ కమిటీలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నట్లు ఆయా ఆలయ కమిటీల అధ్యక్షులు తెలిపారు.

కొలువు దీరిన సీతరాముల స్వామి

ఉత్తర ద్వార దర్శనం.. మోక్షదాయకం

మహావిష్ణువుకు ప్రీతికరమైన ముక్కోటి ఏకాదశి రోజు ఉత్తర ద్వారంలో విష్ణువును దర్శించుకోవడం మోక్షదాయకమని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజున వైకుంఠ సద్వారాలు తెరుచుకుని ఉంటాయని, వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారాన్నే వైకుంఠ ద్వారంగా భావించి వేకువజాము నుంచే భగవత్ దర్శనార్థం భక్తులు నిరీక్షిస్తారు. ఇదే రోజున మహావిష్ణువు గరుడ వాహనంపై ముక్కోటి దేవతలతో కలిసి భువికి వచ్చి దర్శనమిస్తాడని భక్తుల విశ్వాసం. సూర్యోదయానికి ముందే స్నాన, సంధ్యాదులు పూర్తి చేసుకుని దేవాలయానికి వెళ్లి ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే ఆ పరమాత్మ అనుగ్రహం సంపూర్ణంగా లభిస్తుందని, ముక్కోటి దేవతలు ఆశీర్వదిస్తారని భక్తుల నమ్మకం.

పల్లెల్లో వ్యాపారుల పెత్తనం

- మార్కెటింగ్ లైసెన్స్‌లు లేకుండానే బహిరంగంగా పత్తి కొనుగోళ్లు
- న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల్లో పుట్టగొడుగుల్లా వెలిసిన పత్తి కొనుగోలు షాపులు
- సీసీఐ ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ.7,020
- వ్యాపారులు రైతుల వద్ద రూ.6,500లకు కొనుగోలు
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- లాభాలు గడిస్తున్న వ్యాపారులు
- ప్రభుత్వం అండగా నిలవాలంటున్న రైతులు

పత్తి వ్యాపారుల.. మాయాజాలం..!

జహీరాబాద్, డిసెంబర్ 22: పత్తి వ్యాపారుల మాయాజాలంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. విత్తనాలు వేసే సమయంలో అన్నదాతకు విత్తనాలు, ఎరువులు, రసాయన మందులను రైతులకు పత్తి వ్యాపారులు వడ్డీకి ఇస్తారు. పంట చేతికి రాగానే వడ్డీతోసహా రైతు నుంచి వసూలు చేస్తారు. రైతులు పండించిన పత్తిని వ్యాపారులు కొనుగోలు చేస్తారు. వ్యాపారులు చెప్పిన ధరకు రైతులు విక్రయిస్తున్నారు. తేమపేరుతో మార్కెట్‌లో ఉన్న ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. పత్తి వ్యాపారులు మార్కెట్ ఫీజ్ చెల్లించకుండానే వ్యాపారం చేస్తున్నారు. జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో న్యాల్‌కల్, ఝరాసంగం, మొగుడంపల్లి, కోహీర్, జహీరాబాద్ మండలాలు ఉన్నాయి. పత్తి కొనుగోలు చేసేందుకు న్యాల్‌కల్ మండలంలోని న్యాల్‌కల్, ముంగి, గంగ్వార్, ఝరాసంగంతోపాటు పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వ్యాపారులు మార్కెట్ కమిటీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కొనుగోలు చేసి గుజరాత్‌కు పత్తిని లారీల్లో తరలిస్తున్నారు. మార్కెటింగ్, రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేయకపోవడంతో వ్యాపారులు యథేచ్ఛగా లారీల్లో పత్తిని తరలిస్తున్నారు.

జహీరాబాద్ మండలంలో రైతులు సాగు చేసిన పత్తి పంట

మార్కెట్‌ఫీజు చెల్లించకుండానే కొనుగోళ్లు

జహీరాబాద్ ప్రాంతంలో పత్తి వ్యాపారులు మార్కెట్ ఫీజు చెల్లించకుండానే పత్తి కొనుగోలు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో వ్యాపారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారుల మాయాజలంతో ప్రతి ఏడాది రైతులకు దుఃఖమే మిగులుతోంది. సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు గత్యంతరం లేక ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. సీసీఐ మద్దతు ధరకు, వ్యాపారులు కొనుగోలు చేసే ధరకు రూ. రూ.1000 నుంచి రూ.1500 వరకు తేడా ఉంటుంది. రైతులకు మద్దతు ధర కలిపించకపోవడంతోపాటు తూకంలో మోసాలు చేస్తున్నారు. ఆక్రమ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులు నామమాత్రంగానే మిగిలాయి. సర్కార్ నిబంధనల ప్రకారం ప్రైవేట్ వ్యాపారులైనా, ప్రభుత్వ రంగ సంస్థలైనా అధికారుల పర్యవేక్షణలో పంట ఉత్పత్తులు కొనుగోలు చేయాలి. మార్కెటింగ్ శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. జహీరాబాద్ మార్కెట్‌లో విశాలమైన స్థలం ఉన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదు. ఎలక్ట్రానిక్ కాంటాలు సరుకు నిల్వ చేసేందుకు గోదాములు, ప్లాట్‌ఫాంలు ఉన్నా పత్తి కొనుగోలు చేయడం లేదు. వ్యాపారులు రైతుల నుంచి కొనుగోలు చేసిన పత్తిని రాయికోడ్, మునిపల్లి మండలంలో ఉన్న జిన్నింగ్ మిల్లులోనే రైతులపే

వ్యాపారుల సిండికేట్‌తోనే రైతులకు నష్టాలు..

వానాలలో రైతులు అధికంగా పత్తి పంటను వర్షాధారంగా, నీటి వసతుల్లో సాగు చేశారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి కంటికిరెప్పలా కాపాడుకుంటూ వచ్చిన రైతులకు భారీగా వానలు కురవడంతో పత్తి పంటకు తీవ్ర నష్టం జరిగి దిగుబడి తగ్గిపోయింది. పూత, కాయలు పైతం రాలిపోయాయి. పూత ఎక్కువగా కురవడంతో పూత, పిందె రాలిపోయి ఎకరానికి నాలుగైదు క్వింటాళ్ల మేర అన్నదాత నష్టం జరిగింది. పంట దిగుబడి పెరగలేదు. దీనికి తోడుమార్కెట్‌లో వ్యాపారులు సిండికేట్ కావడంతోపాటు కారణం వ్యాపారులు పత్తి వెళ్లికుండా పత్తి క్వింటాళ్లకు పత్తి కొనుగోలు చేసేందుకు లాలీ హెల్పర్ గుజరాత్‌కు చెందిన వ్యాపారులు పత్తి క్వింటాళ్లకు రూ.9,250 పైబడి ధర పలుకుతున్నా జహీరాబాద్ లాలీ హెల్పర్ రూ.9పేల పైబడి ధర పలుకుతున్నా జహీరాబాద్ ప్రాంతంలో వారం రోజుల వరకు రూ. 6,500 వరకు వ్యాపారులు అన్నదాతల నుంచి పత్తిని రూతో అమ్మకాలు చేస్తున్నారు. వాతావరణం చల్లగా ఉండడంతో తేమపేరుతో సీసీఐ ప్రకటించిన ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. మద్దతు ధర క్వింటాలకు 7,020 ఉండగా, తేమపేరుతో రూ. 6,500 నుంచి రూ.6,700 వరకు ఇస్తున్నారు. పత్తి వ్యాపారులు లైసెన్స్ తీసుకోకుండా వ్యాపారం చేస్తున్నారు. తూకంలో మోసాలు చేస్తున్నారు. వ్యాపారులు హమాలీ పేరిట డబ్బులు వసూళ్లు చేస్తున్నారు.

● కూరగాయ సాగులో ఆదర్శంగా నిలుస్తున్న రైతు హనీఫ్
● మల్చింగ్, పందిరి, డ్రిప్ పద్ధతుల్లో సాగు

బీర సాగు.. ఆదాయం బాగు

ఖర్చు రూ.లక్షన్నర.. ఆదాయం రూ.4 లక్షలు

మల్చింగ్, పందిరి, డ్రిప్ పద్ధతిలో బీరకాయ పంట సాగు చేస్తున్నాడు. ఎకరా బీర సాగుకు దాదాపు రూ.లక్షన్నర ఖర్చు అవుతాయని, ఇందులో 25 టన్నులు బీర పంట దిడుబడి వస్తుందని రైతు తెలిపాడు. పెట్టుబడి, కూలీల ఖర్చు పోను ఎకరాకు సుమారుగా రూ.4 లక్షలు దిగుబడి సాధిస్తుందని, 12 ఎకరాల్లో రూ.50 లక్షల ఆదాయం సంపాదించవచ్చని వివరించాడు. వరి సాగుకన్నా కూరగాయల సాగుతోనే ఆదాయం ఎక్కువగా వస్తుందని చెబుతున్నాడు. రైతులకు కూరగాయల సాగుతో మంచి లాభాలు వస్తాయని వ్యవసాయాధికారులు, ఉద్యానవశాఖ అధికారులు సూచిస్తున్నారు.

గుమ్మడిదల, డిసెంబర్22: కౌలు రైతుగా పంటలను సాగు చేసుకున్న రైతు ఇప్పుడు భూస్వామి అయ్యాడు. కూరగాయ పంటలను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని మంభాపూర్ శివారులోని గ్రీన్ ఎకర్‌లో రైతుహనీఫ్ కూరగాయలను పండిస్తున్నాడు. ఆధునిక పద్ధతుల్లో కూరగాయలు సాగు చేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. డిమాండ్ తగ్గట్టు కూరగాయల పంటలను సాగు చేస్తూ కాసుల వర్షం కురిపిస్తున్నారు. రైతు హనీఫ్ సాగు చేస్తున్న పంటలను రాష్ట్ర, జిల్లా ఉద్యానవనశాఖ అధికారులు, వివిధ రాష్ట్రాల రైతులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అభినందిస్తున్నారు.

జీరకాయలను మార్కెట్‌కు తరలిస్తున్న కూలీలు

జీర సాగులో లాభాలు..

గ్రీన్ ఎకర్‌లో వరి పంట సాగుకు ప్రతికూల పరిస్థితుల్లో కూరగాయల పంటలపై రైతు హనీఫ్ దృష్టి సారించారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సబ్సిడీలను వినియోగించుకుని కూరగాయలను సాగు చేశాడు. ఆధునిక పద్ధతులను పాటించారు. తనకున్న 20 ఎకరాలలో 8 ఎకరాల్లో మామిడి తోట, 12 ఎకరాలు బీర పంటను మల్చింగ్, డ్రిప్, పందిరి సాగు ద్వారా పంటలను సాగు చేస్తున్నారు. ఇప్పుడు ఈబీరపంట కోతకు వచ్చింది. రెండు, మూడు రోజులకోసారి బీరకాయలను మార్కెట్‌కు తరలిస్తున్నారు.

మంభాపూర్‌లో రైతు హనీఫ్ సాగు చేస్తున్న జీర పంట

కూరగాయల పంటలనే నమ్ముకున్న

కూరగాయలను మల్చింగ్, డ్రిప్, పద్ధతిలో సాగు చేస్తున్న. ప్రస్తుతం బీర పంట సాగు చేస్తున్న. మల్చింగ్ ద్వారా కలుపు ఉండదు. డ్రిప్ ద్వారా ప్రతి మొక్కకూ ఎరువు అందిస్తా. బీడ పురుగులకు రసాయన ఎరువులు తక్కువ మొత్తంలో వాడుతాను. అధికంగా సేంద్రియ ఎరువుల వైపే మొగ్గు చూపిస్తా. సీజన్‌ను బట్టి పంట మార్పిడి చేస్తున్న. ఒకసారి టమాట, మరోసారి కాకర, బెండ వంటి కూరగాయల పంటలను సాగు చేస్తాను. డిమాండ్‌ను బట్టి కూరగాయలను సాగు చేస్తూ మంచి లాభాలు సాధించవచ్చు. కూరగాయ పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తే రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి పెడుతారు.

– మహ్మద్ హనీఫ్, రైతు, మంభాపూర్, గుమ్మడిదల మండలం

నేడు కిసాన్ దివస్

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఏటా గుమ్మడిదలలో రైతు దినోత్సవ వేడుకలు
వివిధ రకాల పంటల్లో మంచి దిగుబడి సాధించిన రైతులకు సన్మానిస్తున్న రైతు సంఘం సభ్యులు
ఉత్తమ రైతులను సన్మానిస్తున్న రైతుసంఘం ప్రతినిధులు
నేడు గుమ్మడిదలలో రైతు దినోత్సవ వేడుకలు

గుమ్మడిదలలో రైతు దినోత్సవం సందర్భంగా రైతులను సన్మానిస్తున్న రైతు సంఘం ప్రతినిధులు (ఫైల్)

గుమ్మడిదల, డిసెంబర్ 22: దేశ మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా కిసాన్ దివస్ (జాతీయ రైతు దినోత్సవం)ను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పంటల్లో మంచిదిగుబడి సాధిస్తున్న రైతన్నలను ఉత్తమ రైతులుగా ఎంపిక చేసి వారిని రైతు సంఘం సభ్యులు ఘనంగా సన్మానిస్తూ రైతుపండుగను నిర్వహించుకుంటున్నారు. గుమ్మడిదల మండలంలో పలువురు రైతులు వరి పంటతోపాటు వివిధరకాల కూరగాయ పంటలను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఏటా రైతు సంఘం మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయరైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, భారత దేశ మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జయంతిని నిర్వహించి, రైతులకు ఆయన చేసిన సేవలను వివరిస్తారు.

ఏటా రైతుదినోత్సవాన్ని ఘనంగా జరుపుకొంటాం

దేశ మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్ జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకొంటున్నాం. మా మండలంలో వివిధ గ్రామాల్లో రైతులు పండించిన పంటల్లో మంచి దిగుబడి సాధించిన రైతులను, ఆదర్శ రైతులుగా గుర్తించి సన్మానించి, ప్రోత్సహిస్తున్నాం. రైతులకు సహకరిస్తున్న వ్యవసాయ, రెవెన్యూ, బ్యాంకు, సహకార సంఘం అధికారులను గుర్తించి వారిని కూడా సన్మానిస్తున్నాం. దీనివల్ల యువ రైతులు కూడా వ్యవసాయంపై మక్కువ పెంచుకుంటున్నారు. మంచి దిగుబడి సాధించడంలో పోటీపడుతున్నారు.

– రైతు సంఘం అధ్యక్షుడు పోచంగారి మోహన్‌రెడ్డి, గుమ్మడిదల మండలం

వ్యవసాయాన్ని పండుగ చేసింది కేసీఆర్ సర్కార్

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేండ్లలో కేసీఆర్ సర్కార్ వ్యవసాయాన్ని పండుగలా మార్చింది. మాజీ సీఎం కేసీఆర్ సాగుకు ఉచితంగా నిరంతర కరంట్, రైతులను ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పెట్టుబడి సాయం వంటి పథకాలను ఎన్నో తీసుకువచ్చారు. పంటలపై అవగాహన చేయడానికి రైతువేదికలు, రైతు మృతి చెందిందే రూ.5 లక్షల రైతుబీమా అందించి ఆకుటుంబానికి అండగా నిలిచింది కేసీఆర్ సర్కార్. ఇప్పుడు రైతులు వ్యవసాయాన్ని నమ్ముకుని బతుకుతున్నారంటే అది మాజీ సీఎం కేసీఆర్ చలువే.

– నందాల విష్ణువర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్, గుమ్మడిదల మండలం